
తడిసిన ధాన్యం
3

ప్రజాజ్యోతి
నిజామాబాద్
కామారెడ్డి
బుధవారం । 29 । అక్టోబరు । 2025 పేజీలు 5

# వెంటనే సౌకర్యాలు కల్పించండి



– జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ

2

# అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ తనిఖీ

2



# వెంటనే సౌకర్యాలు కల్పించండి

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ

### – జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్.



కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 28. (ప్రజాజ్యోతి)
మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు కేంద్రాల తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.సదా శివనగర్ మండల కేంద్రం, రామరెడ్డి మండలం లోని ఉప్పల్ వాయి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల మేరకు తుపాను ప్రభావం వలన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలో అన్ని వరి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లను చేయాలనీ, రైతులు నష్టపోకుండా, ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లతో పాటు అవసరమైన సౌకర్యాలు వెంటనే వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అధికారులను ఆదేశించారు.రానున్న రోజుల్లో వర్షా ప్రభావంతో అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కాగా, కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు.కేంద్రాల వద్ద వడ్ల కాంటాలను పరిశీలించి, వాతావరణం బాగలేనందున కాంట వేసిన బస్తాలు సంరక్షించుకోవాలని సెంటర్ ఇంఛార్జీకి, సంఘ కార్యదర్శికి సూచించారు కొనుగోలు కేంద్రాలను రైతుల తమ పంటను తీసుకోవచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం ,తదితర పాటించాలని , వర్షం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వడ్ల కుప్పలు వర్షానికి తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలాగే రైస్ మిల్లు వద్ద వడ్ల సంచులు దించుకున్న వెంటనే, రిసిప్ట్ పొంది వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయవలసిందిగా సెంటర్ ఇంఛార్జీకి సూచించారు.జిల్లాలో మొత్తం 427 కేంద్రాలు, 233 ఫాక్స్ కేంద్రాలు, 193 ఐకెపి, గ్రేడ్ ఎ రకం రూపాయల క్వింటాలుకు 2389, సాధారణ రకం క్వింటాలుకు 2369కలెక్టర్ వెంట డిప్యూటి కలెక్టర్ రవితేజ, డిఆర్ఓ మదన్ మోహన్ డి సి ఓ రామ్మోహన్ క్లస్టర్ ఆఫీసర్ లక్ష్మణ్ , డి ఎం, బి సి ఎస్ ఓ (సి ఎస్) ఏవో, ఏ ఈ ఓ సంఘ కార్యదర్శులు, సెంటర్ ఇంఛార్జీలు పాల్గొన్నారు.

## బీర్కూర్ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టినకే శ్రీనిధి



బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 28(ప్రజా జ్యోతి)
బీర్కూర్ మండల పరిధిలో కొత్త ఎంపీడీవోగా కుమారి కె. శ్రీనిధి బాధ్యతలు స్వీకరించారు. ఆమె గ్రూప్–1 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి మొదటిసారిగా బీర్కూర్ మండలంలోనే తన సేవలను ప్రారంభించడం విశేషం.బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె మండలంలోని వివిధ శాఖల అధికారులతో సమావేశమై అభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి హామీ పనులు, హరిత హారం, స్వచ్ఛ భారత్, ఇంద్రమ్మ ఇండ్లు వంటి పథకాల పురోగతిని సమీక్షించారు.ఆమె మాట్లాడుతూ .. ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పుతూ పారదర్శకత, సమర్థత, సేవాభావం కలిగిన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానన్నారు. బీర్కూర్ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా తీసుకెళ్తాను" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఆమెకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## టౌన్ సీఐకి శుభకాంక్షలు



బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 28 ప్రజా జ్యోతి
బాన్సువాడ నూతన సీఐని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ నూతన సీఐగా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన తుల శ్రీధర మంగళవారం పోలీస్ కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనారిటీ నాయకుడు యండి. దావూద్.

## తుఫాన్ ప్రభావం.. తడిసిన వడ్లు, ఆందోళనలో రైతులు

గాంధారి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంతో పాటు పరిసర గ్రామాలను 'మొంథా' తుఫాన్ ప్రభావం మంగళవారం సాయంత్రం తీవ్రంగా తాకింది. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై, ఉరుములు%–%మెరుపులతో కూడిన వర్షం దంచి కొట్టింది. గ్రామాలు చిత్తడిగా మారగా, వర్షం కారణంగా రహదారులు జలమయమయ్యాయి.అకాల వర్షం కారణంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం ప్రారంభమైన క్షణాల్లోనే మార్కెట్ ప్రాంతాల్లో, రహదారులపై నీరు నిల్వగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.ముఖ్యంగా రైతులు తీవ్ర ఆందోళనలో పడ్డారు. ఇప్పటికే కోసి ఆరబెట్టిన వడ్లు తడవకుండా కాపాడుకోవడానికి అన్నదాతలు ప్రాణప్రాయంగా ప్రయత్నించారు. అయినప్పటికీ పలువురు రైతుల ధాన్యం వర్షానికి తడిసి పాడైంది. దీని కారణంగా పంట నష్టాల భయం అలుముకుంది. కొంతమంది రైతులు తమ ధాన్యం రక్షించేందుకు రాత్రంతా శ్రమించినా ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు.రైతుల పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టాలను అంచనా వేయించి తగిన పరిహారం అందించాలని స్థానికులు కోరుతున్నారు.



## జిన్నింగ్ మిల్లు, అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ తనిఖీ

### - జిల్లా అదనపు కలెక్టర్ వి విక్టర్

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 28. (ప్రజాజ్యోతి)
మంగళవారం కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ వి విక్టర్ మద్నూర్ మండలంలో అంతరాష్ట్ర సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. తెలంగాణ రాష్ట్రం లో వరి కోనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయి. సన్న వడ్లకు 500 బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రం లోకి సన్న వడ్లు రాకుండా రాష్ట్ర సరిహద్దు వద్ద చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా పత్తి పంటను మార్కెట్ కు వస్తున్నందున దానికి సంబంధించిన జిన్నింగ్ మిల్లు ను పరిశీలించారు. మిల్లులో తీసుకుంటున్న జాగ్రత్తలు ఏర్పాట్లను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ కార్యదర్శిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ ఎం డి ముజీబ్, సివిల్ సప్లై నాయబ్ తహసిల్దార్ ఖలీద్, రెవెన్యూ, పోలీస్, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ నేనవత్ కస్తూరికి అభినందన

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 28. (ప్రజాజ్యోతి)
నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నేనవత్ కస్తూరి (స్థలం: బాన్సువాడ మండలం, బోర్గం క్యాంపు గ్రామం) తన కృషి, పట్టుదలతో యువతకు ఆదర్శంగా నిలిచారు. కస్తూరి ఏక్లారా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో పదో తరగతి వరకు విద్యనభ్యసించి, అనంతరం వరంగల్‌లో ఇంటర్మీడియట్, కోటీ ఉమెన్స్ కాలేజ్‌లో డిగ్రీ పూర్తి చేశారు. 2024లో పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా ఎంపికై నిజాంసాగర్ పి.ఎస్‌లో విధులు చేపట్టారు.విధుల్లో నిబద్ధతతో పాటు నిరంతర అభ్యాసాన్ని కొనసాగిస్తూ, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో 2025లో టీఎస్పీఎస్సీ నిర్వహించిన ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (గ్రేడ్%–×% (ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్) ఉద్యోగాన్ని సాధించడం విశేషం. పోలీస్ శాఖలో ఎదురయ్యే సమస్యలు, సమయాభావం మధ్య కూడా లభించిన ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకొని విజయం సాధించిన కస్తూరి ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, అభినందించి మేమెంటోతో సత్కరించారు.జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ
%"భవిష్యత్తులో కూడా తన ప్రతిభతో మంచి పేరు సంపాదించి, ప్రజలకు సేవ చేస్తూ, తనదైన ముద్రను వేసుకోవాలని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఆకాంక్షించారు."




## కేసును కొట్టివేయాలి

### జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి

రామారెడ్డి అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)
గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో వీఆర్ఏలు తమ హక్కుల కోసం పోరాడుతున్న స్పందించకపోవడంతో , మనస్థాపం చెంది వీఆర్ఏ అశోక్. మృతి చెందడంతో, నిరసనగా రాస్తరోక నిర్వహించడంతో పలువురిపై కేసు నమోదు కావడంతో , మంగళవారం కోర్టుకు హాజరైన సందర్భంగా వారు మాట్లాడుతూ, వీఆర్ఏల హక్కుల కోసం ఆనాడు కాంగ్రెస్ నాయకులు పోరాటానికి అండగా నిలిచి, కేసుల పాలైనందుకు కోర్టుకు హాజరవుతున్నామని, ప్రభుత్వం స్పందించి కేసును కొట్టివేసేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నారెడ్డి మోహన్ రెడ్డి, నీరుడి రవి, మహమ్మద్ కాజా, మంచిర్యాల విద్యాసాగర్, నర్సింలు, జనార్దన్ రెడ్డి, భీమ్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# అకాల వర్షం.. తడిసిన ధాన్యం

## పలు గ్రామాల్లో తడిసిన ధాన్యం



ఎల్లారెడ్డి, అక్టోబర్– 28(ప్రజా జ్యోతి)
మండలంలోని మంగళవారం సాయంత్రం పలు గ్రామాలలో భారీ వర్షం కురిసింది. దీంతో పలు గ్రామాల్లో రైతులు ఆరబెట్టుకున్న ధాన్యం తడిసి ముద్దయ్యింది. చేతికి వచ్చిన పంట అకాల వర్షానికి తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రధాన రహదారి పక్కన ఉన్న రైతులు ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ధాన్యం తడవకుండా ఉండేందుకు రైతులు నానా అవస్థలు పడ్డారు. ధాన్యాన్ని కుప్పలుగా పేరుస్తూ టార్పాలిన్ కవర్లు కప్పి కాపాడుకునే ప్రయత్నం చేశారు. అకస్మాత్తుగా కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయ్యింది. మండలంలోని లక్ష్మాపూర్, కొట్టాల్, హాజీపూర్, తిమ్మాపూర్ భిక్కనూర్, మీసన్ పల్లి తదితర గ్రామాల్లో మోస్తారు వర్షం కురిసింది. దీంతో రైతులు కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడవకుండా ప్లాస్టిక్ కవర్లు తీసుకొచ్చి కప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చి వారాలు గడుస్తున్న ఇప్పటివరకు తూకం తూకాలు వేయడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో రైతులు జాగ్రత్తగా ఉండాలి

### -తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి



నాగిరెడ్డిపేట్,అక్టోబర్28(ప్రజాజ్యోతి): వాతావరణ శాఖ సూచనల మేరకు తుఫాను ప్రభావం వల్ల రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు జాగ్రత్తగా ఉండాలని తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి కోరారు.మంగళవారం తాండూర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రంలోని రైతులకు పలు సలహాలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్నీ కొనుగోలు కేంద్రాల్లో రైతులు నష్టపోకుండా, ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లతో కప్పి ఉంచాలని ,వరి కోత కోయని రైతులు ఒక రెండు మూడు రోజులు కోయకూడదని,ఇప్పటికే కల్లాలో ఉన్న వరి ధాన్యంను కుప్పలుగా చేసి ఉంచుకోవాలని,తడవకుండా ధాన్యాన్ని జాగ్రత్తగా ఉంచాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంచంద్ర రెడ్డి,దివిటీ కిష్టయ్య,సంజీవులు,భీంరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్వాలాముఖి, కాళుబాబా జెండా ఆవిష్కరణ మహోత్సవం



గాంధారి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని దుబ్బ తాండలో మంగళవారం రోజు జ్వాలాముఖి, కాళుబాబా జెండా ఆవిష్కరణ మహోత్సవం హరిసింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఉదయం నుంచి భక్తుల రాకతో గ్రామం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి గాంధారి, లింగంపేట్, వర్ని, బాన్సువాడ, జుక్కల్, కంగ్టి, ఉమ్మడి నిజామాబాదు, ఆదిలాబాద్ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున మతుర లాబానా నాయకులు, యువకులు, మహిళలు తరలివచ్చి పాల్గొన్నారు.మహోత్సవం సందర్భంగా ఖేల్‌ఖడ్ నృత్యాలతో భక్తులు ఉత్సాహంగా పాల్గొని దేవుని కీర్తనలు గానం చేశారు. వచ్చిన భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం అన్నదానం స్వీకరించారు. ఈ వేడుకకు నాందేడ్ పరుశురాం మహారాజ్, సూరజ్ మహారాజ్, రాంసింగ్ మహారాజ్, మంగళ్‌చంద్ మహారాజ్, దరియా సింగ్ మహారాజ్, మోతీలాల్ మహారాజ్, సిద్దాపూర్ తాండ మహారాజ్ తదితరులు విచ్చేసి కార్యక్రమాన్ని శోభింపజేశారు.గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగిందని లాభానా నాయకులు తెలిపారు. మహారాజ్ ప్రసంగంలో ఏకత్వం, సేవ, భక్తి విలువలను వివరించి భక్తులకు ఆధ్యాత్మిక సందేశం అందించారు. సాయంత్రం ప్రత్యేక భజనాలు, దీపోత్సవం, జెండా ఆరాధన కార్యక్రమాలతో మహోత్సవం ముగిసింది.



## మానసిక వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక వైద్య సేవలు

రాజంపేట అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మానసిక వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా మానసిక వైద్య అధికారి డా.జి.రమణ పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.రమణ మాట్లాడుతూ మానసిక సమస్యలు ఎదురైనప్పుడు నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలని సూచించారు. మతిమరుపు, నిద్రలేమి, అధిక నిద్ర, ఫిట్స్, అతి కోపం, ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలు, మద్యం అలవాటు వంటి సమస్యలు ఉన్నవారు సరైన చికిత్సతో కోలుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా భ్రమల్లో గడపడం, ఒంటరితనం వంటి లక్షణాలు కనపడినప్పుడు వెంటనే వైద్య సలహా తీసుకోవాలని సూచించారు. మానసిక ఆరోగ్యం కాపాడుకోవడం చాలా ముఖ్యమని, ప్రతిరోజూ యోగా, ధ్యానం చేయడం ద్వారా మనసుకు ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. మానసిక సమస్యలు ఎదురైనప్పుడు మొహమాటం లేకుండా వైద్యులను సంప్రదించాలని, అవసరమైతే ఉచిత టోల్ ఫ్రీ నంబర్ 14416 టెలి మానస్ ద్వారా సహాయం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా.వి.రాహుల్ కుమార్, డా.విజయ మహాలక్ష్మి, మెడికల్ ఆఫీసర్, సూపర్వైజర్ మహ్మద్ మంజూర్, స్టాఫ్ నర్స్ ఇందిరా, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం – ప్రాణదానం



భిక్కనూరు అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)
భిక్కనూరు పట్టణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, సి ఐ సంపత్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని, తద్వారా అత్యవసర పరిస్థితులలో ఉన్న వారికి ప్రాణదానం చేసిన వారవుతారని ఆయన తెలిపారు.



## పూజా కార్యక్రమంలో పాల్గొన్న సుభాష్ రెడ్డి

ఎల్లారెడ్డి, అక్టోబర్– 28 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ జమదగ్ని చింతల పోచమ్మ ప్రతిష్ఠాపన మహోత్సవంలో వడ్డేపల్లి సుభాష్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ మహోత్సవంలో భాగంగా శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వడ్డేపల్లి సుభాష్ రెడ్డి కి పంతులు రమేష్ శర్మ అర్చన చేసి తీర్థ ప్రసాదలు అందజేసిన అనంతరం ఆశీర్వచనం అందజేశారు. అంతకుముందు గౌడ సంఘం ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## కౌలుదారులం కాదు పట్టేదారులం

- భూభారతిపై చలనం లేని తహసిల్దార్?
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అలసత్వం ఎందుకు?
- డిసిసి రేసులో ముందు వరుసలో గోత్రాల



భిక్కనూరు అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు గోత్రాల శివశంకర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని, ఒకే ఇంటిపై రెండుసార్లు బిల్లు పడడం జరిగింది. అదేవిధంగా ఆధార్ కార్డులో లోపాలు ఉన్నాయని ఆఫీసుల చుట్టూ లబ్ధిదారులను తిప్పడం, ఇండ్లు మంజూరైన కొందరికి ఒక్క రూపాయి కూడా బిల్లు పడకపోవడం, ముఖ్యంగా జంగంపల్లి గ్రామానికి చెందిన మోహన్ గౌడ్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందేమో అన్న ఆశతో రేకుల షెడ్డును తొలగించుకొని రెండు లక్షల రూపాయల అప్పు కాగా తీరా చూస్తే ఇందిరమ్మ ఇల్లు జాబితాలో పేరు లేకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. అతనికి తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశాడు. ఫిబ్రవరి నెలలో భూభారతిలో వచ్చిన సమస్యలపై నేటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరు ఎత్తినట్టుగా తహసిల్దార్ వ్యవహరిస్తుందని తీవ్రంగా మండిపడ్డాడు. రైతుల పట్ల ఇంత చిన్నచూపు ఎందుకు అని ప్రశ్నించాడు. రైతు దగ్గర వన్ బి, ఉంటుంది పాణి ఉన్నప్పటికీ భూభారతిలో వారి పేరు ఉండదు. దీన్నిబట్టి అర్థమవుతుంది భూభారతిలో ఎటువంటి అవకతవకలు జరుగుతున్నాయి అనేది, అధికారుల విజ్ఞతకే వదిలేస్తున్నామని ఆయన నిరాశ వ్యక్తం చేశాడు.

## మహిళా అభివృద్ధికి గ్రామ సంఘాలు ముందుండాలి

భిక్కనూరు అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు పట్టణంలోని ఐకెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ మహిళ సంఘాల సభ్యులతో ఐకెపి సాయిలు సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధికి గ్రామ మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం చేయాలని తెలిపారు. బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుంటున్న లబ్ధిదారులు చేస్తున్న వ్యాపారాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రుణాలను సకాలంలో చెల్లించే విధంగా ఐకెపి సిబ్బంది చొరవ తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు సభ్యులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని, ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, మహిళా అభివృద్ధితో గ్రామీణ అభివృద్ధి జరుగుతుందని తెలిపాడు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు మరియు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.





## ఎల్లారెడ్డి ఎంపీడీవోగా తహెరా బేగం బాధ్యతలు

ఎల్లారెడ్డి ,అక్టోబర్ 28,(ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి నూతన ఎంపీడీవోగా తహెరా బేగం, మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కు ఎంపీఓ అతినారపు ప్రకాష్ సిబ్బంది స్వాగతం పలికి శాలువాకప్పి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లారెడ్డి నూతన ఎంపీడీవో తహెరా బేగం మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ , ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మల్లయ్య, మౌనిక, పంచాయతీ కార్యదర్శులు సవిత, స్వప్న, రాజయ్య, అశోక్, సంతోష్, కృష్ణమూర్తి, సిద్ధిఖీ, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

రాజంపేట అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)
తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రాజంపేట మండలంలోని బస్సన్నపల్లి, తలమడ్ల గ్రామాల్లో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులకు ఎంపీడీవో బాలకృష్ణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల నిర్మాణ స్థలాలకు మార్కింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల గృహ కల సాకారం కోసం ప్రతి లబ్ధిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నదని తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో పనులు పూర్తి చేసి, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. నిర్మాణ పనులను నాణ్యతతో ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాదవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

మోర్తాడ్ అక్టోబర్28(ప్రజా జ్యోతి) యువత చదువుతోపాటు క్రీడల్లో రన్నించాలని భీంగల్ సీఐ సత్యనారాయణ గౌడ్ అన్నారు. మంగళవారం మండలం తాళ్లరాంపురం గ్రామంలో సొసైటీ ఫంక్షన్హాల్ లో ఓపెన్ టు కబడ్డీ టోర్నమెంట్ భీంగల్ సిఐసత్యనారాయణ గౌడ్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత డ్రగ్స్ మదకద్రవ్యాలను వాడకూడదని నవ సమాజం నిర్మాణానికి యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించి దేశం అభివృద్ధి లో భాగస్వాములు కావాలని కోరారు ఈ క్రీడాలో ఆరోగ్యతోపాటు ఐక్యతను చాటుతాయని అన్నారు. విజయవంతగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎరగట్ల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పడాల రాజేశ్వర్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ వైస్ ప్రెసిడెంట్ గంగాధర్ రెడ్డి సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ రాజ్ కుమార్ రాజేందర్ఆనందు అఫీషియల్స్ పాల్గొన్నారు.



# బాధ్యతారాహిత్యాన్ని సహించేది లేదు: ఎస్పీ రాజేష్ చంద్ర

భిక్కనూరు అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)
పాస్ పోర్ట్ విచారణలో నిర్లక్ష్యం వహించి, బాధ్యత రాహిత్యంగా వ్యవహరించినందుకు డి ఎస్ బి విభాగంలో పనిచేసిన బిక్కనూర్ పోలీస్ స్టేషన్ కు చెందిన ఏఎస్ఐ నరసయ్యను, రామారెడ్డి స్టేషన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి పైన ఇన్చార్జి డిఐజి సన్ ప్రీత్ సింగ్ సస్పెన్షన్ ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వీరిని సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఏ శాఖలో అయినా బాధ్యతరాహిత్యానికి స్థానం లేదని, ముఖ్యంగా పోలీసు శాఖలో ఇలాంటివి జరిగితే సహించేది లేదని తెలిపారు.

## ఆలయంలో కార్తీక దీపోత్సవం



రామారెడ్డి అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలోని శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి సింధూర పూజలు సమర్పించిన పిదప, కార్తీక మాసం పురస్కరించుకొని మొదటి మంగళవారం ఆలయంలో కార్తీక దీపోత్సవం, సత్యనారాయణ పూజలు, స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం పరిశీలన

### ఏఈఓ రాకేష్



రామారెడ్డి అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలో ప్రారంభమైన కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఏఈఓ రాకేష్ పర్యవేక్షించారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి రైతులకు పాలు సూచనలు చేశారు. తెచ్చిన ధాన్యాన్ని వర్షాలకు తడవకుండా ప్రభుత్వ నిబంధన మేరకు తేమ శాతం ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వాతావరణ దృశ్య రైతులు పాలిథిన్ కవర్లను కప్పి ధాన్యాన్ని భద్రంగా ఉంచుకోవాలని పలు సూచనలు చేయడం జరిగింది.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవాలు



మాచారెడ్డి అక్టోబర్ 28. (ప్రజాజ్యోతి)
మాచారెడ్డి మండల కేంద్రం చుక్కాపూర్ గ్రామ అటవీ ప్రాంతంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో కార్తీక దీపోత్సవాలలో భాగంగా మంగళవారం ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో అర్చకులు సిబ్బంది మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ రైటర్స్ కు శిక్షణ ప్రారంభించిన పోలీస్ కమిషనర్

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 28 (ప్రజాజ్యోతి)
నిజామాబాద్ పోలీస్ కార్యాలయంలో కొత్తగా పోలీస్ స్టేషన్స్ రైటర్స్ గా నియమితులైనటువంటి సిబ్బందికి వారం రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమానికి హాజరై ప్రారంభించిన పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సమగ్రంగా రికార్డుల నిర్వహణలో నైపుణ్యం పెంపొందించడం, పారదర్శకత , సమయపాలన పోలీసు వ్యవస్థ బలోపేతానికి ముఖ్యమైన అంశాలు అని తెలియజేశారు. ఈ శిక్షణలో పోలీస్ స్టేషన్ రైటర్స్కు కేసు దర్యాప్తు పత్రాలు , ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ , సైబర్ క్రైమ్ రికార్డింగ్ , రిపోర్టింగ్ , మరియు ఆధునిక పోలీస్ డాక్యుమెంటేషన్ పద్ధతులపై , మార్గదర్శకాలు అందించబడతాయి. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్నపోస్టేషన్ రైటర్స్ కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణ పూర్తి అయిన పిదప సిబ్బంది పోలీస్ స్టేషన్ కు వెళ్లిన తదుపరి తమ పై అధికారులకు ఈ శిక్షణ గురించి క్షుణ్ణంగా తెలియజేసి సిబ్బంది పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదరులతో ఏవిధంగా ఉండాలో, కేసులు నమోదు అవుతే ఏ విధంగా సత్వర చర్యలు తీసుకోవాలో అట్టి కేసులలో శాస్త్ర సాంకేతిక పద్ధతులు ఏ విధంగా చేయాలో తెలియజేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ( అడ్మిన్ ) జి. బస్వా రెడ్డి , పోలీసు శిక్షణ కేంద్రం ఏసిపి రాజశేఖర్ , సీఐ శ్రీ శివరాం తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీవారి ఉత్సవాలకు అంకురార్పణ

భీంగల్ అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి ).
మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీమన్నింబాచల క్షేత్రం పై శ్రీ లక్ష్మీనరసింహుని ఉత్సవాలకు అర్చకులు అంకురార్పణ గావించారు. స్వామి క్షేత్రంపై బ్రహ్మోత్సవాలు ఈ నెల 27 నుండి ప్రారంభం అయ్యాయి. అందులో భాగంగా మంగళవారం అంకురార్పణ కార్యక్రమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల ప్రారంభానికి సంకేతంగా విశ్వక్షేన పూజను స్వామి వారి గర్భాలయం లో నిర్వహించారు. అనంతరం స్వామివారిని పల్లకిలో కల్యాణ మండపంలో ఉంచారు.పుణ్యాహ వచనము, రక్షా బందనము, శ్రీమద్భావగీత పారాయణము జరిపారు. అనంతరం పుట్టమన్ను సేకరించి, ద్వాదశ పాత్రలలో బీజాలను అలికి బీజాలు మొలకెత్తించే ప్రక్రియను జరిపారు. విగ్రహ ప్రతిష్ట చేసేందుకు ఎలాంటి ఆటంకం కలగకుండా భగవంతునికి స్వపనోత్సవం చేసే ప్రక్రియలో భాగంగా అంకురార్పణ నిర్వహించడం జరిగిందని అర్చకులు తెలిపారు. ఉత్సవాల మొదలు నుండి చివరి వరకు ఎలాంటి విఘ్నం కలగకుండ విజయవంతంగా జరిగేందుకు అంకురార్పణ గావించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్తలు నంబి పార్థసారథి, విజయసారథి ఇతర అర్చకులు తెలిపారు.

## ఆపదలో ఉన్న బాలలను ఆదుకుందాం...!

**బాల్య వివాహం చట్టరీత్యా నేరం 1లక్ష జరిమానా 2 సంవత్సరాలు జైలు శిక్ష**

**జిల్లా పరిరక్షణ అధికారి నాగేల్లి బాబు**

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 28( ప్రజా జ్యోతి)
ఆపదలో ఉన్న బాలలను ఆదుకుందాం...! నిజామాబాద్ రూరల్ సిరికొండ ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం బాల్య వివాహాల నిలుపుదల, చట్టబద్ధత లేని దత్తత తీసుకోవడం నేరం, బడి బయట పిల్లలు లేకుండా చూడడం, మాదకద్రవ్యాల జోలికి పిల్లలు వెళ్లకుండా చూడడం, తప్పిపోయిన బాలలు, బాల కార్మికులు, బాల్య వివాహాలు, ఒంటరిగా ఉన్న బాలలు, వీధి బాలలు, ఇంటి నుండి పారిపోయిన బాలలు. లైంగిక వేధింపులకు, దోపిడీ, అవమానాలకు గురైన బాలలు. హెచ్ఐవికి గురైన బాలలు. హెచ్ఐవి అండ్ ఏఐడిఎస్ బాధితుల బాలలు. ప్రకృతి వైపరీత్యం మానవ తప్పిదం వల్ల నష్టపోయిన బాలలు. అంగవైకల్యంతో ఉన్న బాలలు. బిక్షాటన చేస్తున్న బాలలు. అనాధలు నిరాదరణకు గురైన బాలలు. దీర్ఘకాలిక/ ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న బాలు. సెక్స్ వర్కర్ల పిల్లలు. అక్రమ రవాణాకు గురైన పిల్లలు. పై బాలల సహాయం కొరకు 1098 కు లేదా 100 కు ఫోన్ చేయాలని గ్రామ పంచాయితీ సెక్రటరీలకు అవగాహన సదస్సు నిర్వహించిన జిల్లా బాలల పరిరక్షణ అధికారి నాగవెల్లి బాబు. బాల్య వివాహం చేయడం చట్టరీత్యా నేరం. బాల కార్మికులు లేకుండా చూడడం బడి బయట పిల్లలు లేకుండా చూడడం మాదకద్రవ్యాల జోలికి పిల్లలు వెళ్లకుండా చూడడం. పై అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అమ్మాయికి 18 సంవత్సరాల లోపు అబ్బాయికి 21 సంవత్సరాలలోపు వివాహం చేస్తే అది బాల్య వివాహం అవుతుంది. బాల్య వివాహం వల్ల జరిగే నష్టాలు. పుట్టబోయే పిల్లలు అంగవైకల్యంతో మానసికంగా ఎదుగుదల లేక పుట్టడం జరుగుతుందని అన్నారు. మాతృ మరణాలు శిశు మరణాలు సంభవించడం, భార్య భర్తల మధ్య అన్యోన్య సంబంధాలు లేకపోవడం వల్ల విడిపోవడం జరుగుతుందని ఆయన అన్నారు. బాల్య వివాహం చేసిన వారికి 1లక్ష రూపాయల జరిమానా 2 సంవత్సరాల జైలు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు. పైన తెలిపిన సమస్యలు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1098 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని జిల్లా బాలల పరిరక్షణ అధికారి నాగేల్లి బాబు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.ఆర్ మనోహర్ రెడ్డి, ఎమ్మార్వో ఆర్ రవీందర్ రావు, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ అరవింద్, 1098 జోష్నా మేడం, సాయిలు, సోషల్ వర్మ, పోలీస్ సిబ్బంది, 108 సిబ్బంది, అంగన్వాడి సూపర్వైజర్ కె. అరుణ, సవిత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పైపులైన్ పనులను పరిశీలించిన ఎస్సీ రాజేంద్ర కుమార్

వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 28 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ నియోజకవర్గంలోని సిరికొండ మండలం కొండూరు గ్రామ కప్పలవాగు పరిసరాల్లో జరుగుతున్న మిషన్ భగీరథ పైపులైన్ పనులను మంగళవారం ఎస్సీ రాజేంద్ర కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. మిషన్ భగీరథ పనులు వేగంగా పూర్తవ్వాలంటే అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి అని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పైపులైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, గ్రామ ప్రజలకు నీటి సరఫరా ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతేకాక, పనుల నాణ్యత పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని హెచ్చరించారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు చేరాలనే లక్ష్యంతో సాయిశక్తులన్నీ వినియోగిస్తాము, వారం రోజుల్లో ఈ పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం అని రాజేంద్ర కుమార్ పేర్కొన్నారు. అన్ని ఇండ్లకు నీళ్లు రావడంలేదని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఎస్సీ మాట్లాడుతూ.. మిషిని భగీరథ నీళ్లు ఇంటింటికి చీరాలన్నదే ప్రభుత్వ లక్ష్యం, కానీ కొందరు, మిషిని భగీరథ పైపులైనుకు బిగించిన చెర్రలను తీసివేసి అధికంగా నీళ్లు రావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. పైపులైన్ కు చెరల్ తీయడం వల్ల ముందర ఉండే ఇంటి వాళ్లకు నీళ్లు పోవడానికి నీటి ప్రెషర్ ఉండదని సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఈ నరేష్, డిఈ అరుణ్ కుమార్, ఏఈ శివ, మండల ఇన్‌ఛార్జ్ చారి, సిబ్బంది, కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ కోర్స్ పరీక్షల తేదీలు విడుదల

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 28 (ప్రజా జ్యోతి)
డిచ్పల్లి తెలంగాణ విద్యాలయ పరిధిలో పీజీ ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్ ( ఏపీ ఈ, ఐపిసిహెచ్ ) ఏడవ మరియు తొమ్మిదవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు నవంబర్ 06 నుండి 17 తేది వరకు నిర్వహిస్తామని కంట్రోలర్ ప్రొఫెసర్ కే సంపత్ కుమార్ తెలిపారు. పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని కంట్రోలర్ తెలిపారు.

# ఆలీబాబా నలుగురు దొంగలు

**కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు,కవిత సంతోష్ రావులు...**

**పదేళ్ల ప్రభుత్వంలో పోడు భూములు గుర్తుకు రాలేవా...!**

**బిజెపి వాళ్ళు త్వరలో దేశాన్ని అమ్మేస్తారు...**

**గ్రామీణ ఎమ్మెల్యే డాక్టర్ రేగులపల్లి భూపతిరెడ్డి**



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 28( ప్రజాజ్యోతి)
నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తాటిపత్రిలను రైతులకు పంపిణీ చేసిన గ్రామీణ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..
గత కెసిఆర్ ప్రభుత్వం పేదవాడికి ఏమి చేయకుండా ఆలీబాబా నలుగురు దొంగలు లెక్క కెసిఆర్, హరీష్ రావు, కేటీఆర్, కవిత, సంతోష్ రావులు తెలంగాణ దోచుకున్నారని తీవ్రంగా విమర్శించారు. జిల్లా వ్యవసాయ కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ మోపాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేసిన తాటి పత్రిల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కెసిఆర్, వారి కుటుంబ సభ్యులు తెలంగాణ పై పడి ప్రజల సొమ్మును దోచుకున్నారని విమర్శించారు. ముసలి కన్నీరు కారుస్తూ, మాజీ ఎంపీ కవిత మోపాల్ మండలంలో తిరుగుతూ పోడు భూముల గురించి మాట్లాడడం సిగ్గుచేటుగా ఉందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. పదేళ్లు వారి ప్రభుత్వం ఉన్నప్పుడు పోడు భూముల గురించి ఊసే లేదని, దళితులకు మూడెకరాలు ఇస్తామని పదేళ్ల ప్రభుత్వంలో వారిని మోసం చేయడం జరిగిందని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, గ్రామ సర్పంచ్ లుగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షలతో వరి ధాన్యం నానిపోతున్న క్రమంలో రైతులకు ఇబ్బంది కావడంతో వరి ధాన్యాన్ని కాపాడాలని రైతులకు తాటి పాత్రులను ఇవ్వాలని నిర్ణయించమని అన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తాటి పత్రులను మోపాల్ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంలోని రైతులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మోపాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గంగారెడ్డి, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, మోపాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సాయి రెడ్డి , ఏఎంసీ డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దిష్టి బొమ్మను ఉరితీశిన ఏబివిపి నాయకులు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 28 (ప్రజా జ్యోతి)
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబివిపి తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఉరితీశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షుడు పృథ్వీ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని, రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రెండుసార్లు ప్రైవేట్ కళాశాలల బకాయిలు విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. దసరాకు 600 కోట్లు, దీపావళికి 600 కోట్లు ఇస్తామని చెప్పి, ఆ హామీలను కూడా నిలబెట్టుకోలేకపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీ కార్యదర్శి సమీర్ మాట్లాడుతూ...ప్రభుత్వం వెంటనే రూ.8,300 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మంత్రులను, ముఖ్యమంత్రిని ఎక్కడికక్కడ అడ్డుకొని నిరసనలు చేపడతామని హెచ్చరించారు. విద్యార్థి లోకం మరోసారి తెలంగాణ ఉద్యమం తరహాలో పోరాటానికి సిద్ధమవుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అమృత్ చారి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మోహన్, ఉపాధ్యక్షుడు అక్షయ్, అశోక్, అజయ్, మనోజ్, సంయుక్త కార్యదర్శులు అనిల్, అఖిల్, మీడియా ఇంచార్జ్ కార్తీక్, విద్యార్థి నాయకులు విజయ్, శివ, పవన్ కళ్యాణ్, రామకృష్ణ, చరణ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి పథకాలు అందజేసిన సిపి

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 28 (ప్రజా జ్యోతి)



నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ యందు. నిజామాబాద్ పోలీస్ శాఖలో వివిధ విభాగాలలో విధులు నిర్వర్తిస్తూన్న సిబ్బందికి ఈ మధ్యకాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నుంచి వచ్చినటువంటి పోలీస్ మహోన్నత సేవా పథకం , పోలీస్ ఉత్తమ సేవ పథకాలు , పోలీసు సేవ పథకాలు , అతి ఉత్కృష్ట సేవ పథకాలు , ఉత్కృష్ట సేవా పథకాలు మొత్తం 95 వచ్చిన సందర్భముగా వాటిని మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్. చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ సిబ్బంది వివిధ విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది తమ కర్తవ్యాన్ని నిబద్ధతతో, అంకితభావంతో నిర్వర్తిస్తున్నారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో మీరు చూపిన సేవా మనోభావం ప్రశంసనీయమైనది. మీ యొక్క సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో పథకాలకు ఎంపిక చేసి పంపడం జరిగింది. ఈ రోజు మీ కృషిని గుర్తించి పతకాలు అందజేయడం నాకు ఎంతో గర్వకారణం. ఈ పతకాలు కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదు ఇది మీ సేవా స్ఫూర్తికి , కష్టపడి పనిచేసే నిబద్ధతకు ప్రతీక. మీ అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ప్రజాసేవలో మరింత ప్రతిభ చూపాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ ( ఏఆర్ ) శ్రీ రామ్ చందర్ రావు, పతకములు పొందినటువంటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే జైలు శిక్ష తప్పదు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 28 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ సిరికొండ ఎస్సై జె రామకృష్ణ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా, మద్యం తాగి నలుగురు వ్యక్తులు వాహనాలు నడపంగా తనిఖీలో పట్టుబడగా, పట్టుబడ్డ నలుగురిని ఆర్మూర్ కోర్టుకు హాజరుపరచగా మెజిస్ట్రేట్ వారికి రెండు రోజుల జైలు శిక్ష విధించిందని ఎస్సై జె రామకృష్ణ తెలిపారు. పోలీస్ శాఖ ప్రజల ప్రాణ భద్రత కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠిన చర్యలు తీసుకుంటుంది, మద్యం సేవించి వాహనాలు నడిపితే మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుంది. కావున ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్సై వాహనదారులను హెచ్చరించారు. వాహనాదారులు ఈ క్రింది సూచనలు తప్పక పాటించాలి. మద్యం సేవించి ఎప్పుడు వాహనాలు నడపవద్దు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఎలిమెంట్ ధరించాలి. వాహనాలను నడిపేటప్పుడు (మొబైల్ లో మాట్లాడరాదు) మొబైల్ ఉపయోగించవద్దు. ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలి. మీ ప్రాణాలు మీ చేతుల్లో ఉన్నాయని వాహనాదారులకు ఎస్సై జె రామకృష్ణ హెచ్చరించారు.

## అల్పజోలంతో పట్టుబడ్డ ఇద్దరు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 28 (ప్రజాజ్యోతి)
కల్లులో కలిపే మత్తు పదార్థంతో పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులు. నిజామాబాద్ రూరల్ మోపాల మండలం తానా కూర్దు గ్రామంలో కల్లులో కలపడానికి అల్పజోలం తీసుకు వస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు, పోలీసులు అక్కడికి వెళ్లి కాప్ కాసి ఉండగా ఇద్దరు వ్యక్తులు పాల్ద గ్రామానికి చెందిన ప్రవీణ్ గౌడ్, నిజామాబాద్ కు చెందిన సాగర్ గౌడ్ నిషేధిత మతపదార్థమైన అల్ట్రా జోలంను తీసుకొని తాన కుర్దు వైపు వైపు వెళు తుండగా పట్టుకుని వారి వద్ద నుండి 580 గ్రాముల అల్ప జోలం ను సీజ్ చేసి కేసు నమోదు కోర్టులో హాజరుపరచగా జైలు శిక్ష పడ్డాదని ఎస్సై జెడ్ సుస్మిత తెలిపారు. అల్పజూలం డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న, వాడడం సాగు చేయడం కొనడం అమ్మడం లాంటివి చట్టరీత్య నేరాలుగా పరిగణించబడతాయని వీరిపై ఎం డి పి ఎస్ యాక్ట్ లో కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.